
# చేరవల్సినచోటు



యూనివర్సిటీ బహూకరించిన తాజా డిగ్రీ, లోకజ్ఞానం లోపించిన నీతి నియమాలు, అర్థం లేని ఆవేశాలూ కలిగిన రాజారాం ఆ సాయంత్రం రోడ్డుమీద నడుస్తూ, అడ్డంగా పడున్న ఓ కాయితాన్ని కాలితో పక్కకి తన్నాడు.

రిజర్వు బ్యాంకు నించి అప్పుడే బైటపడి, వయసుతో పెళపెళ లాడుతున్న ఓ రెండ్రూపాయల్నోటు చిత్తు కాయితం అడ్డు తొలగినందున ముసిముసిగా నవ్వుతూ దర్శనమిచ్చింది.

యండమూరి సత్యన్నారాయణ

రాజారాం చటుక్కున వంగి దాన్ని తీసాడు.

"ఏమో! రూపాయి ఖర్చుతో మీరు లక్షాధికారులు కావచ్చు. వచ్చి లాటరీ టిక్కెట్టు కొని అదృష్టాన్ని పరీక్షించు కోండి" అని రోడ్డు పక్కనున్న కిళ్ళీషాపులోని మైకు ప్రజల మనోనిబ్బరానికి పరీక్ష పెడుతున్నది.

రాజారాం రెండు రూపాయల నోటును పైకెత్తి పట్టుకొని కిళ్ళీ షాపు వైపు నడిచాడు

"ఆఁ రేపే డ్రా! రేపటితో మీరు లక్షాధికారులు" మైకులో కేకలేస్తున్న కిళ్ళీకొట్టువాడు, రాజారాం చేతిలోని రెండ్రూపాయల నోటు చూసి మరీ రెచ్చిపోయాడు.

"ఈ రెండ్రూపాయలు రోడ్డుమీద దొరికింది—" అన్నాడు రాజారాం.

"అదృష్టమప్పుడే మీ వెంట పడింది. దాంతో ఓ రెండు లాటరీ టిక్కెట్లు కొని పంట పండించుకోండి, రేపు లక్షాధికారులు కండి" అంటూ 'కొట్టు' వాడు రెండు లాటరీ టిక్కెట్లు బైటికి తీసాడు.

రాజారాం పెదాలు బిగుసుకొన్నై.

"దయచేసి ఓ సహాయం చేస్తారా ?" అడిగాడు.

"చెప్పండి సార్ !" అంటూ లాటరీ టిక్కెట్లున్న చేతిని యింకొంచెం చాపి అడిగాడు కొట్టువాడు.

"రోడ్డుమీద ఓ రెండ్రూపాయలనోటు దొరికిందని, అదెవరిదైతే వారొచ్చి తీసి కెళ్ళొచ్చని మైకులో ఒకసారి చెప్పగలరా ?" అడిగాడు రాజారాం.

కొట్టువాడో క్షణంసేపు రాజారాంని ఆశ్చర్యంతో చూసాడు. ఆ తర్వాత ఆ కుర్రాడు పరాచిక మాడుతున్నాడేమోనని అనుమానించాడు.

కానీ రాజారాం ముఖంలో కనిపించిన సిన్సియారిటీ చూడంగానే కొట్టువాడికి — అమాయకత్వమంతా ఓ ముద్దగా ఏర్పడి. తర్వాత ఈ కుర్రాడి ఆకారంలోకి ఫిరా యించిందేమోనన్న భావన కలిగింది.

కిళ్ళీషాపతను యేమీ మాట్లాడకముందే, ఆ కొట్టుముందు ఉబుసుపోక చేరిన అవధ్ అనబడే అవధాని రాజారాంతో — "రెండ్రూపాయల్నాదని ఎవరూ రాకపోతే ?" అన్న అనుమానాన్ని వ్యక్తం చేసాడు!

రాజారాం కొట్టువాడితో చెప్పాడు— "ఎవరూ రాకపోతే ఈ నోటు మీ దగ్గరే వుంచి, చీకటి పడేలోపు మరికొన్నిసార్లు ఎనౌన్సు చేసి చూడండి అప్పటికి ఎవరూ రాకపోతే ఆ రెండ్రూపాయల్తో ఓ రెండు లాటరీ టిక్కెట్లు కొందాం. ప్రయిజేదైనా తగిలే, ఆ మొత్తాన్ని ముఖ్యమంత్రి నిధికి పంపుదాం."

అవధ్ చిన్నగా నవ్వాడు. కొట్టువాడు నిర్మొహమాటంగా పెద్దపెట్టునే నవ్వేశాడు, నవ్వేసి—

"నువ్వెక్కడి సత్తెకాలపోడివోయ్ బాబూ! ఇదంతా చచ్చే పీకులాటవుద్దిగాని, అయినా నువ్వెంత అమాయకపోడివో నీకు తెలీటానికి మైకులో చెబ్తా చూడు" అన్నాడు.

రాజారాం ముఖం ఎర్రబడింది. నీతి నియమాల గురించి ఈ యిల్లిటరేట్‌కి ఓ ఉపన్యాసమిద్దామనుకొన్నాడు. కాని- ఆ రెండ్రూపాయల్నోటును దాని స్వంతదారుకు చేర్చడం తన అవసరంగా భావించడం వల్ల ఉద్రేకాన్ని తమాయించుకొన్నాడు.

కొట్టువాడు మైకు దగ్గరికి చేరి చెప్పసాగాడు మృదువుగా— "ఆ బాబూ! ఎవరో దురదృష్టవంతుడు రోడ్డుమీదో రెండ్రూపాయల్నోటు పారేసుకొన్నాడండీ! అది మాకు దొరికింది. పారేసుకొన్నాయ నెవరో వచ్చి ఆ నోటు తీసికెళ్ళండి బాబూ" అని క్షణం సేపాగి ఊపిరి పీల్చుకొని "-పోయిందనుకొన్న ఆ నోటు తీసుకొని ఓ రెండు లాటరీ టిక్కెట్లు కొనుక్కోండి బాబూ- ఏమో! అదే మిమ్మల్ని లక్షాధికారుల్ని చేయొచ్చు – ఆ రండి బాబూ ... రోడ్డు మీద రెండ్రూపాయలు పారేసుకొన్నాయనెవరో వచ్చి దాన్ని తీసికెళ్ళండి బాబూ!"

రాజారాంకి ఆ ఎనౌన్స్‌మెంట్ సజెస్టివ్‌గా వున్నట్టు తోచింది అయినా ఆ నోటు స్వంతదారు కోరికిన నోటును తిరిగి లాటరీ టిక్కెట్లకి తగలెయ్య పోవచ్చులే అనే నమ్మకమూ కల్గింది. తర్వాత-

"నేనో పావుగంట చూసి వెళ్ళిపోతాను — నాకు పనుంది ఎవరూ రాకపోతే నే చెప్పి నట్టు చేయండి-" ఏదో చెప్పబోతుండగా షాపనుత రాజారాంని ఆపాడు

"పావుగంటసేపా ?! చూస్తుండండి-" అని నవ్వి కొట్టువాడు మళ్ళీ మైకు పట్టుకొని "—ఆఁ ఎవరో రెండ్రూపాయలు రోడ్డుమీద పారేసుకొన్నారు బాబూ" అని పాతపాట ఆలాపించాడు.

రెండో విడత ఎనౌన్స్‌మెంటు కొంత సంచలనాన్ని కల్గించింది నలుగురైదుగురు కిళ్ళీకొట్టు దగ్గరికి చేరారు.

అందులో ఒకడు కిళ్ళీ కొట్టతన్ని "గుర్నాథం! రెండ్రూపాయలు దొరికింద టోయ్ ?" అనడిగాడు పరామర్శగా.

"ఔన్సార్! పారేసుకొన్న వాళ్ళెవరో చెప్పి పట్టుకొపోవచ్చు" అని గుర్నాథం మైకందుకొని "రెండ్రూపాయల్నోటొటి..." అని గొంతు చించుకోనారంభించాడు.

"ఆ నోటు మీలో ఎవర్దైనానా ?" అనడిగాడు రాజారాం షాపు దగ్గరకి చేరిన వార్ని

'లేదు బాబూ! రెండ్రూపాయలు దొరకడ మేవిటీ, అదెవరో అందరికీ దండోరా వేయడమేవిటి ? ఎవర్దో వాళకి యిచ్చేస్తా మనడమేవిటి ? యిదే యుగమో తెల్సుకొందా మనొచ్చా!" అన్నాడు వాళ్ళలో ఒకాయన.

మిగిల్నవాళ్ళూ ఆ నోటు తమది కాదని, కేవలం వినోదం చూడ్డాని కొచ్చామనీ అన్నారు.

"అదేంటి ? ఆ నోటు మాదని మీలో ఎవరూ క్లయిమ్ చేసుకోడంలేదూ ? మహాప్రభో! ధర్మం యిలాగున నాలుగు పాదాలా నడిచేస్తున్నదేవిటి ?" అని తీవ్రంగా తల్లడిల్లాడు. అవధ్.

యింతలో నల్లగా, పొట్టిగా, సన్నగా వుండి కళ్ళజోడూ, లాల్చీ, పైజామాలు ధరించిన శాల్తీ హడావిడిగా అక్కడికి చేరింది. ఆ శాల్తీని నామవాచకంలో జోగారావని, 'సర్వనామం'లో మాస్టారనీ అంటారు

"రెండ్రూపాయల్దొరికిందా గుర్నాథం! నాదేలాగుందోయ్ అది" అన్నాడాయన అనుమానంగా. ఇటీవల్నే ఆయన మాస్టారు వృత్తినించి రిటైరైనాడు.

"లాగుల్లూ, పొంట్లు లాభంలేదండి ... అది మీదేనా ? కాదా ?" నిర్మొహమాటంగా అడిగాడు గుర్నాథం.

"అవునోయ్ ... యిందాకిక్కడ పేపర్ చదూకోనెళ్ళా గదా ... కాఫీ హోటల్లోకెళ్ళి చూస్తే ఏడ్రూపాయలుండాల్సింది, అయిదే వున్నై జేబులో! మా ఆవిడగానీ ఏందు కైనా తీసిందేవో యింటి కెళ్ళాక అడగాలను కొన్నా...కాఫీ తాగి బైటికొద్దును గదా ని మాట వినిపించిందోయ్ మైకులో."

"అయితే పట్టుకొపొండి మాస్టారూ మీ రెండ్రూపాయలూ" అన్నాడు రాజారాం నిశ్చింతగా-ఎక్కువసేపు యిందుకోసం కాచుక్కూర్చోవాల్సిన అవసరం లేకపోయినందుకు ఆనందిస్తూ.

ఇంతలో—టక్ చేసుకోని, బూట్సేసుకో మన్న ఓ కుర్రాడక్కడికి ఎక్కడ్నించో ఊడిపడ్డాడు—"గుర్నాథం! ఇందాక అయిదు నోటిచ్చి సిగెరెట్లు కొంటే మూడివ్వాల్సింది ఎంతిచ్చావ్ ?" అని గర్జిస్తూ.

"మూడూ యిచ్చాసావీ" అన్నాడు గుర్నాథం.

ఆ కుర్రాడు కాలేజీ స్టూడెంట్స్ యూనియన్లో సాంస్కృతిక కార్యదర్శి. అయితే—గుర్నాథం అలాటి వాటిని ఖాతరు చేయడు.

"మూడిస్తే ఒకటే వుందేం ?" అని సాం. కా. వెటకారంగా అని, జేబులోంచి ఒక రూపాయి కాయితం తీసి ప్రదర్శించాడు

"ఇంకో రెండ్రూపాయల్నోటు కూడా యిచ్చాసావీ! సరిగ్గా చూసుకో' అన్నాడు నిర్లక్ష్యంగా గుర్నాథం.

"చూసుకోనే అడుగుతున్నా నువ్వొకటే యిచ్చావ్!" కసిరాడు సాం. కా.


"మూడూ యిచ్చా ... ఎక్కడ పారేసు కొన్నావో ఎతుక్కో ఎళ్ళెళ్ళు" అన్నాడు గుర్నాథం విసుగ్గా.

అత్యుత్తమ విద్యాబోధనకై—విచ్చేయండి.
గాయత్రీవిజ్ఞాన మందిర్
(రిజిష్టర్డ్)
రామగిరి, నల్లగొండ.
2,3,4, తరగతులకు
మెరిట్ స్కాలర్‌షిప్స్ కలవు.
— యం. అన్నపూర్ణ,
బి.ఏ., టి.టి.సి.—వ్యవహర్త.

దీర్ఘవ్యాధులకు ఉత్తమవైద్యం
దురభ్యాసములకు లోనై,
దాంపత్యసౌఖ్యంపొందలేనివారికి
హెర్నియా. చర్మవ్యాధులకు
పోష్టుద్వారా వరిబీజం(బుడ్డ)
ఇస్నోఫిలియా ఉబ్బసం (దమ్ము)
జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల
వ్యాధులకు ఆపరేషన్ లేకుండా
చికిత్స చేయబడును. -రండి
డా॥దేవర
3/1 ( ీపేట, గుంటూరు, (A.P.)

మీ గృహాలంకరణకు
కావలసిన
ఫర్నిషింగ్స్,డోర్ కర్టెన్స్
బెడ్ షీట్స్,టవల్స్,
కార్ సీట్ కవర్స్
ఆకర్షణీయమైన రంగులలో
అసంఖ్యాకమైన డిజైన్లలో
లభించును.
PHONE:73708
డెకార్స
V.H.R.కాంప్లెక్స్
బీసెంట్ రోడ్
విజయవాడ-2.

ప్రథమ చికిత్సకు ముందు చికిత్స
భారతదేశంలో మొట్టమొదటి
నాస్ మెడికేటెడ్
స్టెరిలెయిడ్స్
ప్రీఎయిడ్
స్టెరైల్ డ్రెస్సింగ్స్
- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడినది
- చిన్న ప్రమాద గాయాలను సూక్ష్మక్రిముల బారి నుండి రక్షించు కోడానికి
- డాక్టర్‌ని సంప్రదించేముందు ఉపయోగించేది.




వివరములకు:
స్టెలెమ్ ఫార్మా ఎంటర్‌ప్రైజెస్
డ్రెస్సింగ్ డివిజన్
విజయవాడ-520 011 ఆంధ్రప్రదేశ్
గ్రామ్స్ : స్టెరిలెయిడ్స్ ఫోన్స్: 77124, 74395 P.P.


# చేరవల్సిన చోటు

"ఏంమాట్లాడుతున్నావ్ నువ్వు" అంటూ చొక్కాచేతులు మడవసాగాడు సా కా.

ఆ కుర్రాడి దూకుడూ, ధీమా చూసే సరికి అందరికంటే ముందు జోగారావుగారి తల దిమ్మెక్కింది.

"ఆగాగబ్బాయ్" అని సాం. కా. ని ఆపి, గుర్నాథంతో—

"చూడు గుర్నాథం! ఆ నోటు ఒకవేళ నాది కాదేవోనోయ్.. నా జేబులో నోటు మా ఆవిడే తీసుకొందేవో ... పాపమానోటా కుర్రాడికే యిచ్చేయ్" అన్నాడు

"మీకు తెలీదులెండి మాస్టారూ ... నే నితనికిచ్చింది పాత నోటు ... మనకు దొరికిందేవో కొత్తది" అన్నాడు గుర్నాథం.

"అసల్నువ్ నాకేనోటూ యివ్వలేదు ... ముందో రెండ్రూపాయలెత్తియిటు!" అర్చాడు సా. కా.

"ఆ సంగతిందాకే జూసుకోవాలి ... యిప్పుడొచ్చరిస్తే ఏం లాభం ? అయినా నీకు మూడ్రూపాయలివ్వడం సొసుగుర్తుంది" అన్నాడు గుర్నాథం నిర్లక్ష్యంగా.

మరో నిమిషంలో అక్కడ యుద్ధరంగం ఏర్పాటయేదేగానీ, యింతలో - రిక్షా రంగడు అక్కడ ప్రత్యక్షమయ్యాడు లబలబలాడుతూ.

"బాబ్బాబు నా రెండ్రూపాయల్నాకిచ్చేయండ్నాయనో! అదే యియ్యాల మాకు తిండిగ్గతి ... లేకుంటే పస్తే బాబో" అంటూ గుర్నాథం చేతులు పట్టేసుకొన్నాడు రంగడు.

"రెండ్రూపాయ లివ్వడ వేంట్రా ? నీ గొడవేంటసలు?" అనడిగాడు అవధ్.

రంగడు సాం.కా. కేసి తిరిగి "మైకులో ఏం సెబ్తున్నారని యిందాక నిన్నడిగానా బాబూ—" అని, గుర్నాథం కేసి తిరిగి "యీ బాబేవో ఎవరో రెండ్రూపాయలు పారేసుకొన్నార్ట, వచ్చి తీసికెల్లమంటన్నారు! ఏందోసూద్దాం అని యిటొచ్చినాడు ఎందుకో అనుమానవేసి బనీస్ల్బిలో సూద్దును గదా యిందాక బేరం తోలిన రెండ్రూపాయలూ జేబిలో లేవు ... బాబ్బాబు నాట్నాదే ... నాకిచ్చే నాయనా" అని రంగడు ఆవేశపడ సాగాడు.

గుర్నాథం సాం. కా. కేసి తిరిగి కళ్లెర్రజేసి "భలేవాడివయ్యా

సా వు లూ ! రెండ్రూపాయల్దొరికిందని మైకులో చెబ్తే విని, దాన్నెగరేసుకుపోడానికి- ఏం తెలీనట్టే నాటకమాడతావా ?'' అనడిగాడు కోపంగా.

సాం.కా. రంగడికేసి విషాదంగా చూసి, గుర్నాధం వంక తిరిగి పళ్ళికిలించి''గుర్నాధం! రెండ్రూపాయ లెవరివైతే వాళ్ల కిచ్చేస్తా నన్నావ్ ! అది నిజంగా ఎవర్దో నువ్వెట్టా కనుక్కొంటావోనని పరీక్షించా... పాపం... అది ఈ రిక్షా అతన్దే లాగుంది... యిచ్చై'' అని మెహర్బానీగా అంటూ అక్కడ్నించి జారుకొన్నాడు.

''బ్బాబ్బాబు...పొద్దుట్నించి బేరాలే నేవు! రిక్షా కిరాయి పోను ఆ రెండ్రూపాయలే వుంది... ఎట్టా పడిందో అది కింద పడిపోనాది... నా నోట్నాకిచ్చే నాయనా...లేకుంటే యియ్యాల నాకు, నా పెళ్లాం పిల్లలకి గింజలుండవ్... యింకో బేరమైనా తగిలే నాగుల్లేదు'' అని రంగడు తిరిగి వేడుకోసాగాడు.

''మాస్టారూ! మీరేవంటారు ... యిచ్చేద్దావా?'' అని గుర్నాధం జోగారావుకోసం చూసాడు. జోగారావు ఆ ఛాయలే లేదు!

మిగిల్న యిద్దరూ క్లయిమెంట్సు లేకపోవడంవల్ల రాజారాం, గుర్నాధాలతోపాటు అక్కడున్న జనంకూడా ఆ నోటు రిక్షావాడిదేనని నిర్ణయించారు.

తర్వాత అయిదు నిమిషాల పాటు అవథ్, గుర్నాధం చేసిన క్రాస్ పరీక్షలో, సమయస్ఫూర్తిగా జవాబులిచ్చి రంగడు ఆ నోటు తనదేనని రుజూ చేసుకొన్నాడు.

చివరికి ''నోటు యితన్దే లాగుంది ... యిచ్చేయండి గుర్నాధం గారూ'' అన్నాడు రాజారాం.

''పోయి న్నోపెట్లా పోయిందనుకోని – ఓ రెండు లాటరీ టిక్కెట్లు పట్టుకపోరా! రేపేరా డ్రా ... లక్షాధికారి వౌతావేమో రేపటికల్లా!'' ఆశగా ఆశపెట్టాడు గుర్నాధం.

రంగడు రెండు చెవులూ తాకేలా పళ్లికిలించి ''రేపటి లచ్చెవడి క్కావాలి బాబూ... ఈ రోజు తిండికుంటే సాలు! నా రెండ్రూపాయల్నాకిప్పించండి'' అన్నాడు.

రాజారాంకు ఆనందం వేసింది. ''పాపం ! లాటరీ వద్దు పాడూవద్దు ... అతనెండూ అతనికిచ్చి పంపెయ్యండి!'' అన్నాడు.

గుర్నాధం చేసేది లేక పెటపెటలాడుతున్న రెండ్రూపాయల్నోటును రంగడి చేతిలో పెట్టాడు.

వాడి భాషలో ''ధర్మం తప్పక జయిస్తుంది''వంటి నాలుగు మంచి మాటలు, అందరికీ కృతజ్ఞతలూ చెప్పి రంగడు వెళ్లిపోయాడు.

అప్పటికి చీకటి పడుతున్నది. కొద్దిగా ఆలశ్యమైనా నోటును, దాని స్వంతదారుకు చేర్చగలిగినందుకు రాజారాం ఆనందపడ్డాడు.

పడి ''ఇంకా నయం! ఆ నోటును ముందరిద్దర్లో ఎవరికైనా యిచ్చేసావుకాదు నమ్మి'' అన్నాడు.

''ఏంటో ననుకొన్నా గానీ .. రోజులంత పాడుగా లేవు ! ఒక నోటు కోసం ముగ్గురే వచ్చారు'' అన్నాడు గుర్నాధం.

''ఎంతమందొచ్చినా నిజంగా నోటు పోగొట్టుకొన్నవాడి ముఖంలో కళే వేరు!''అని రంగడి ముఖాన్ని గుర్తుతెచ్చుకోని తృప్తిపడ్డాడు రాజారాం.

''మరీ అంత నమ్మకం పెట్టుకోకండి... ఆ రిక్షా రంగడు వాళ్ళగూడెంలో నాటకాలూ, డ్రామాలూ బాగా వేస్తుంటాడు'' అన్నాడు అర్థోక్తిగా అవథ్

''అంటే ... రంగడు నాటకమాడాడంటారా?'' తల అడ్డంగా తిప్పుతూ వెటకారంగా అడిగాడు రాజారాం.

''ఇక్కడ అబద్ధమాడినా... యింకో అరగంటలో వాడు రంగమ్మ సారా కొట్టు దగ్గరికి చేరకపోడు ... మందు కొట్టేప్పుడు మాత్రం వాడు నాటకాలూ, అబద్ధాలూ ఆట్టం చేయడు'' అన్నాడు అవథ్ నవ్వుతూ.

రాజారాం కెందుకో అసంతృప్తి కల్గింది. నిజాయతీమీద పరిశోధన చేయాలనిపించింది.

* * *


''చిట్టీ ! ఓ రెండ్రూపాయల్ది పోసుకోవే'' అంటూ రంగమ్మ పదమూడేళ్ళ కూతురు బుగ్గమీద చిటికేసాడు రంగడు. ఎందుకైనా పనికొస్తుందని యిప్పట్నించే యిలా చిటికెలు వెయ్యడంలాటి పన్లు చేస్తుంటాడు చిట్టిని.

''నీ కరువిచ్చినా – గోడకెల్లేసినా ఓటే'' అంది రంగమ్మ ఈసడింపుగా.

''అరువెందుకే రంగా! యియ్యాలప్పనంగా రెండ్రూపాయలు బజాయించినాన్లే ! కటికలొక్కానికే పోసుకో'' అన్నాడు రంగడు హుషారుగా.

తర్వాత తన నటనా చాతుర్యం, సమయస్ఫూర్తి యివ్వాళ తనకు రెండ్రూపాయల ఆదాయాన్నెలా తెచ్చిపెట్టాయో- సారా చప్పరిస్తూ, తోటి మద్యపాన ప్రియులకు వాడు వివరించసాగాడు, సారా పలికించే భాషలో.

బైట్నించి అందులో సగం విని, మిగతా సగం వినేందుకు మనసొప్పక, నీరసంగా యింటిదారి పట్టాడు రాజారాం !




డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.
వివాహము వాయిదా వేయ
నవసరము లేదు. హస్త
ప్రయోగం, నరముల బల
హీనత, శీఘ్రస్ఖలనములకు
ఆయుర్వేద చికిత్స.
పోస్టుద్వారా చికిత్స కలదు
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి.
ఫోన్ : 700, 1010.



ఆంధ్రపత్రిక
దినపత్రిక చదవండి.
♦ సాహిత్య సేవకు
♦♦ సాహిత్య స్థాయికి
♦ తాజా వార్తలకు
♦♦ కొత్త శీర్షికలకు
చదవండి!

స్విస్ మోడల్ — 17 జువెల్స్
రిస్టువాచీ రు. 30 మాత్రమే!
ఈ ఆఫర్ 20 రోజులు మాత్రమే
స్విస్ మోడల్ ఆల్‌ప్రూవ్ సరిగ్గా పనిచేయుటకై ఎలెక్ట్రానిక్స్‌తో పరీక్షించబడినది. 17 జువెల్స్ వాణ్యమైన రిస్టువాచీ 2 ఏండ్ల గ్యారంటీతో రు. 30 లకే మా సేల్స్ ప్రమోషన్ ప్లాన్‌క్రింద పొందవచ్చును. అడ్వాన్స్ అవసరం లేదు. మీ ఆర్డర్ నేడే పంపండి. ఏజంట్లుకూడ కావలెను.
Advertising Manager,
OLYMPIC INDIA (WAP)
Hamilton Road DELHI-6



ఆంధ్రపత్రిక
రుధిరోద్గారి
సంవత్సరాది సంచికకు
రచయితలు/రచయిత్రులు
తమ రచనలను
31–12–1982 తేదీలోపుగా
పంపకోరుచున్నాము.
—సంపాదకుడు

# చేరవల్సిన చోటు

హుషారుగా విషాద గీతాన్నొదాన్ని ఈల వేస్తూ వచ్చి, రంగడు తడికెనో తాపు తన్ని "రత్తీ! కూడెట్టుకో" అని చీకట్లో వున్న పెళ్లానికో సలహా యిచ్చాడు.

మెల్లిగా దీపం వెలిగింది.

"కూడొండ లేదీ పూట" అంది రత్తి భయంగా.

"ఎందుకే ? రెండూపాయలిచ్చిపోయినాగా ! నూకలెత్తించలా ?" అడిగాడు రంగడు

వాడు హుషారుగా వుండకపోయినట్లయితే, ఈ పాటికీ రత్తి వీపుగిలుండాల్సింది. ఆ విషయం రత్తికి తెల్సు

"పిల్ల ముండకు డబ్బులిచ్చి నూకలకి పంపినా—బజార్లో యాడ్నో డబ్బులు పారేసుకొచ్చింది" అంది రత్తి భయంగా. రంగడు నిర్ఘాంతపోయాడు.

"యాడ పారేసిందట !" అడిగాడు.

మొగుడింకా బూతులు మొదలు పెట్టనందుకు రత్తికి ఆశ్చర్యవేసింది.

"ఏవో ... ముండ ... పెద్ద బజార్లో యాడో లాటరీ టిక్కట్లమ్మేకాడ పాట లేస్తుంటే యింటా వించుందట ... ఆడే పారేసుండాల ... సినిమా పాటలింటే సొయ్యి తెలీదు దానికి" అంది రత్తి.

మతి పోయింది రంగడికి.

"పిల్ల ముండని కొట్టినావటే ?" అడిగాడు ఆదోరకంగా.

"వళ్ళు సీరేసినా ... రెండ్రూపాయలు... యాడ్నించొత్తై ? ఏడ్సేడ్సియిప్పుడే నిద్దర బోయింది" అంది రత్తి బాధగా.

రంగడు మెల్లిగా పిల్ల పడుకోనున్న దగ్గరికెళ్లి చూసాడు.

పదేళ్ల ఆ పిల్ల కాళ్లు ముడుచుకొని పడుకోనుంది. దాని అమాయకపు ముఖం మీద కన్నీళ్ల చారికలు, ఎర్రటి వేళ్ల గుర్తులు.

రంగడు బాధగా నిట్టూర్చాడు.

కానీ సారాకొట్టు రంగమ్మ రొంటెన తన మిత్రులతో చేరిన పెళ పెళ లాడే రెండ్రూపాయల్నోటు కిల కిలా నవ్వుతున్నది. ★